TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

9440555990

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 304 మంగళవారం 11-07-2025 పేజీలు : 06 వేల : 05/-

# తెలంగాణలో భూ సమస్యలకు చెక్



**హైదరాబాద్ (మన వెలుగు ) జులై 11 :** తెలంగాణలో భూసంబంధిత సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి లైసెన్స్డు సర్వేయర్లను, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించనున్నట్టు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పంచాయతీ అధికారిని (జీపీవో), ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరు మంది లైసెన్స్డ్ సర్వేయర్లు నియమించనున్నట్టు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా శిక్షణ పొందిన సర్వేయర్లకు ఈ నెల 27న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జేఎన్‌టియు ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఫలితాలను ఆగస్టు 12న ప్రకటిస్తారు. అర్హత సాధించిన అభ్యర్థులకు 40 రోజుల అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు.లైసెన్స్డ్ సర్వేయర్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 10 వేల మంది అభ్యర్థులు స్పందించారు. వీరిలో మే 26 నుంచి మొదటి విడతగా 7 వేల మందికి శిక్షణ ప్రారంభమైంది. ఈ నెల 26తో వీరికి 50 రోజుల శిక్షణ పూర్తవుతుంది. మిగిలిన 3 వేల మందికి ఆగస్టు రెండో వారం నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. మరోవైపు విఆర్వో, వీఆర్ఏలకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక అర్హత పరీక్ష నిర్వహించగా 3,554 మంది ఎంపికయ్యారు. రెవెన్యూ సంఘాల అభ్యర్థనపై మళ్లీ ఈ నెల 27న మరోసారి అర్హత పరీక్ష నిర్వహించనున్నారు.గతంలో మానవయంతంగా మినహాయించిన 413 నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా 5 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా సర్వే విజయవంతంగా పూర్తయింది. సలార్ నగర్ (మహబూబ్‌నగర్), కొమ్మనాపల్లి (జగిత్యాల్), ములుగుమడ (ఖమ్మం), నూగూరు (ములుగు), షాహిద్ నగర్ (సంగారెడ్డి) గ్రామాల్లో మొత్తం 2,988 ఎకరాల్లో భౌతిక సర్వేను అధికారులు నిర్వహించారు. రైతుల సమక్షంలో, ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ ముగిసినట్టు మంత్రి తెలిపారు. దీనివల్ల భూములపై స్పష్టత, యాజమాన్యంలో పారదర్శకత, భూ వివాదాల పరిష్కారానికి మార్గం ఏర్పడనుంది. మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

# రేవంత్ సర్కార్ కీలక ప్రకటన



**హైదరాబాద్ (మన వెలుగు ) జులై 11:** ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది.. ఈ క్రమంలోనే.. రేవంత్ సర్కార్.. కొత్తగా మంజూరైన వారికి రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ నెల 14న జరుగనుంది. దీంతో తెలంగాణలో 11.3 లక్షల మంది పేదలకు లబ్ధి చేకూరనుంది. వీటితో రేషన్ కార్డుల సంఖ్య తెలంగాణలో 94.72 లక్షలకు చేరింది.కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తుంగతుర్తిలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎప్పుడైనా తెల్లరేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే 13 వేల కోట్లతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు.

# మరోసారి ముంచేసిన ట్రిపుల్ సెంచరీ వీరుడు




లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు ఆసక్తికరగా సాగుతోంది. ఇరు జట్లు హెూరాహెూరీగా పోటీ పడుతున్నాయి. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేసి ఆలౌట్ అయింది. తొలి రోజు 4 వికెట్లు మాత్రమే కోల్పోయిన ఇంగ్లాండ్ రెండో రోజు బుమ్రా దెబ్బకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్‌కు టీమిండియాకు ఓపెనర్ యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. మూడు ఫోర్లతో మంచి జోష్‌లో కనిపించిన జైస్వాల్.. అదే ఊపులో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. దీంతో టీమిండియా 13 పరుగులకే తొలి వికెట్ కోల్పోయింది.ఇక వన్‌డౌన్‌లో వచ్చిన కరుణ్ నాయర్, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. రెండో వికెట్‌కు ఇద్దరూ కలిసి హాఫ్ సెంచరీ పార్ట్నర్‌షిప్ నెలకొల్పారు. ఈ క్రమంలో కరుణ్ నాయర్ బాగా ఆడుతున్నట్లు కనిపించాడు. చాలా ఏళ్ల తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన నాయర్‌కు ఈ సిరీస్‌లో మంచి ఇన్నింగ్స్ లేదు. తొలి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనే డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత కూడా పెద్ద స్కోర్లు కొట్టలేదు. తొలిసారి మంచి టచ్‌లో కనిపించాడు. చూడచక్కటి షాట్లు ఆడాడు. హమ్మయ్యా.. నాయర్ నుంచి ఒక మంచి స్కోర్ రాబోతుంది అనుకున్న టైమ్‌లో బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో జో రూట్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు.ఈ సారి కచ్చితం హాఫ్ సెంచరీ చేస్తాడని అనుకుంటే.. 62 బంతుల్లో 4 ఫోర్లతో 40 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ సిరీస్‌లో నాయర్‌కు ఇదే అత్యధిక స్కోర్. 2016లో టీమిండియా తరఫున ట్రిపుల్ సెంచరీ కొట్టిన నాయర్ నుంచి అలాంటి ఇన్నింగ్స్‌ను క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు. కానీ, నాయర్‌కు మాత్రం పాపం ఏదీ కలిసి రావడం లేదు. మంచి స్టార్ట్ లభించినా.. అది పెద్ద ఇన్నింగ్స్‌గా మారడం లేదు. మరి చూడాలి.. 40 పరుగుల ఇన్నింగ్స్ ఇచ్చిన కాన్ఫిడెన్స్‌తో రెండో ఇన్నింగ్స్‌లో అయినా నాయర్ పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడో లేదో చూడాలి.

# 26 ప్రత్యేక రైళ్ల సేవలు మరో నెల పాటు పొడగింపు

2లో



# శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇచ్చోడలో ఘనంగా గురుపౌర్ణమి



**బోథ్ (మన వెలుగు) జులై 10 :** ఇచ్చోడ మండల కేంద్రము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల లో గురు పౌర్ణమి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక వేత్త శ్రీ బొడ్డు బోజన్న గారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాస మహర్షి జన్మించిన రోజున ఆషాఢమాసం లో వచ్చే పౌర్ణమి రోజున గురు పౌర్ణమి ని జరుపు కుంటారు అని,దీన్ని వ్యాస పౌర్ణమి అని కూడా అంటారని,ఈ రోజున గురువులకు పూజించడం,సన్మానించడం వారి ఆశీస్సులు పొందడం జరుగుతుంది అని గురువు అంటే చీకట్లో నుండి వెలుగులోకి తీసుకు వచ్చే భగవద్ స్వరూపుడు అని అన్నారు. అనంతరం పాఠశాల ఆచార్యులు,,కమిటీ సభ్యులు భోజన్న గారిని సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి శ్రీ సామన్ పెల్లి సుదర్శన్, ప్రధానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్, ఆచార్యులు ఉషారాణి, గాయత్రి,భారతి, సుజాత,శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయండి




**బోథ్ (మన వెలుగు) జులై 10 :** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి. జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి వినతి.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఈ ప్రాంత ప్రజల చిరాకాల ఆకాంక్ష నెరవేర్చాలని బోథ్ నియోజకవర్గ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, తరలిపోయిన కార్యాలయాలను తిరిగి బోథ్ కిరప్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు సాంస్కృతిక పర్యాటక శాఖ, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి వినతి పత్రం సమర్పించారు.వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో పూర్తి వివరాలు తీసుకొని, ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తానని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాథోడ్ బాపూరావు, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మెరుగు దాసు తదితరులు పాల్గొన్నారు

# గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్




**బోథ్ (మన వెలుగు) జులై 10 :** తలమడుగు మండలంలోని ఖోడాద్ గ్రామంలో గురు పూర్ణిమ సందర్భంగా శ్రీ బాజిరావ్ బాబా ఆలయంలో పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్, కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజ అనంతరం ఎమ్మెల్యే కి ఆలయ సభ్యులు భక్తులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మిక వర్గానికి టీయూసిఐ విప్లవ జేజేలు




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 10 :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి, శ్రామిక భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల జేఏసీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపును జయప్రదం చేసిన జిల్లాలోని కార్మిక వర్గానికి టీయూసీఐ జిల్లా కమిటీ తరపున విప్లవ జేజేలు తెలియజేస్తున్నామన్నారు. నిన్న దేశవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మందికి పైగా కార్మికులు సార్వత్రిక సమ్మెలో ఉత్సాహంగా పాల్గొని కార్మికశక్తినితెలియజేశారన్నారుమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి కార్మిక వ్యతిరేక 04 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలని, పనిగంటల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో టీయూసీఐ జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి, జిల్లా నాయకులు కిరణ్, రవికుమార్ లు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై విస్తృత అవగాహన



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి మహిళా సంఘాల సభ్యులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డీఆర్డీఓ సాయగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.పద్మశ్రీ నేతృత్వంలో తెలంగాణా సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎం.జీ ఫంక్షన్ హాల్ లో ఒక బృందం, దొంకేశ్వర్ మండలంలోని సత్తె గంగవ్వ ఫంక్షన్ హాల్ లో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు, మహిళా శక్తి కాంటీన్ లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ పవర్ యూనిట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

# మన వెలుగు కథనం ఎఫెక్ట్


మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
www.manaveluguepaper.com
10 Jul 2025 - Page 3

3 మన వెలుగు MANA VELUGU TELUGU DAILY

చిన్నగూడూరు మండల నూతన ఎమ్మార్వో నియామకం లేక సామాన్య ప్రజలకు తీవ్రఇబ్బందులు

- కుల,నివాస,ఫ్యామిలీ,కొత్త రేషన్ కార్డుల కై వరుస క్రమం
- ఆఫీసులో పదుల సంఖ్యలో పెండింగ్ లో దరఖాస్తులు
- నూతన ఎమ్మార్వో కోసం సామాన్య ప్రజల ఎదురు చూపులు
- జిల్లా కలెక్టర్ సారుస్పందించి త్వరగా నూతన ఎమ్మార్వో ను నియమించాలని సంబధిత ధరఖాస్తుదారుల వేడుకోలు

మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 09 : మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో నీ తహసీల్దార్ కార్యాలయంలో నూతన ఎమ్మార్వో నియామకం లేక సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇదే మండల ఎమ్మార్వో గా విధులు నిర్వర్తించిన మహబూబ్ అలీ గత నెల జూన్ 30వ తేదీన పదవిరమణ చేశారు,అప్పటి నుండి ఇప్పటి వరకు నూతన ఎమ్మార్వో నియామకం జరగక పోవడంతో వివిధ పనుల దరఖాస్తుల చేసుకోవడానికి వచ్చిన సామాన్య ప్రజలకు ఎమ్మార్వో లేక పోవడంతో నిరాశ చెందుతున్నారు, కుల,నివాస,ఫ్యామిలీ నూతన రేషన్ కార్డులు,రేషన్ కార్డుల లో పేర్లు తొలగింపు,పేరును చేర్చుట లాంటి పనులు ఎమ్మార్వో డిజిటల్ సంతకంతో కూడిన పని కాబట్టి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అంతే కాక నూతన రేషన్ కార్డుల కై ఈ నెల 14తేదిన డిజిటల్ కార్డులు జారీ ప్రక్రియ ఉంటుదన్న నేపథ్యంలో ఇక నూతన రేషన్ కార్డుల జారీ చేసి సైటు ముగిస్తుందన్న ఆందోళనలో ఉన్నట్లు దరఖాస్తు దారులు వాపోతున్నారు, సంబధిత జిల్లా కలెక్టర్, స్పందించి నూతన ఎమ్మార్వో ను నియమించాలని సంబధిత మండల సామాన్య ప్రజలు,దరఖాస్తు దారులు వేడుకొంటున్నారు.

## - నూతన తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరణ



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 10 :** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల తహసీల్దార్ గా ఎస్ సంపత్ కుమార్ గురువారం భాద్యతలు స్వీకరించారు,ఖమ్మ జిల్లా సింగరేణి మండలం నుండి చిన్న గూడూరు మండలంకు బదిలీపై వచ్చారు,గతంలో ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో మహబూబ్ అలీ గత నెల 30న పదవిరమణ చేసారు,ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవిన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు,అనంతరం రెవిన్యూ సిబ్బంది తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన ఏఐసిసి విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్



**బోథ్ (మన వెలుగు) జులై 10 :** సోనాల మండలం లోని సాకేర గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ళను గురువారం పరిశీలించి లబ్ధిదారితో మాట్లాడరు.ఈ సందర్భంగా తుల అరుణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లని పెద్దోడితో సమానంగా పేదోడు కూడా ఆత్మగౌరవంతో జీవించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిందని ఇంత పెద్ద మొత్తంలో ఇల్లను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, కి మాజీ ఎంపీ సోయం బాపూ రావు కి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అధ్యక్షులు జుంగాల భోజన్న, మాజీ సర్పంచ్ వినోద్, రామ్ చందర్, కాకాజీ , హరి సింగ్, బలిరాం, సుధీర్, గంగాధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్బంగా వ్యాస మహర్షి చిత్ర పటానికి పూజలు




**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జులై 10 :** కుత్బుల్లాపూర్ మెట్టుకాన్గూడా మండల ప్రాథమిక పాఠశాలలో గురు పౌర్ణమి సందర్బంగా వ్యాస మహర్షి గురువులు చిత్ర పటానికి పూల మాల వేసి పూజలు చేసారు పాఠశాల హెడ్ మాస్టర్ తబిత ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర, గురు సాక్షాత్ ప్రాబ్రహ్మ, తస్మాయిశ్రీ గురువే నమః అని అన్నారు పెద్దలు గురువును తల్లి, తండ్రులను పూజించిన వారు ఎప్పటికి పై స్థాయి లో ఉంటారు వారికీ విద్య చక్కగా బోధపడుతుం ది అలాగే ఈరోజు పుట్టినరోజు రోజు జరుపుకుంటున్న చౌదరిగారి సాయి బాబా రెడ్డికి శుభాకాంక్షలు తెలియచేసారు ఈజ కార్యక్రమంలో టీచర్ జి. విజయ, ఈగ ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, సాయి రెడ్డి, బాపి రెడ్డి పాలుకొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



**బోథ్ (మన వెలుగు) జులై 10 :** ఇచ్చోడ మండల కేంద్రంలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా DTCO(PO) Dr.సుమలత ఆధ్వర్యంలో (ZPHS) పాఠశాల యందు క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మరియు PHC ఇచ్చోడ లో TB (క్షయ) వ్యాధి లక్షణాలు కలిగిన,మరియు వ్యాధిగ్రస్తులున్న 69 మందికి X-Ray తీయడం జరిగింది అలాగే 10 మంది తెమడ పరీక్ష కోసం CBNAAT కు పంపించడం జరిగింది, అలాగే PHC Medical Officer, Dr. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో BC Hostel (G) ఇచ్చోడ లో మెడికల్ క్యాంపు నిర్వహించి,సీజనల్ వ్యాధుల పట్ల, మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో DTCO (PO) Dr,సుమలత,Dr Kiran Kumar (MO),Dr Madurima (MO), మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు PHCఆరోగ్య సిబ్బందిలు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా ప్రధాన రహదారులు



**బోథ్ (మన వెలుగు) జులై 10 :** ఇచ్చోడ మండల కేంద్రం లోని టీచర్స్ కాలనీ, అశోక్ నగర్, కలనిలకు వెళ్లే రహదారులు అస్వ్యావస్తంగా తయారయ్యాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతిని గుంతలు బురద మయంగా మారింది నిత్యం ఆ రోడ్డుపై ప్రయాణించే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీవాసులకు ప్రధానంగా వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



# మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలి

## - జిల్లా కలెక్టర కు సిపిఎం విజ్ఞప్తి




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 10 :** సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు నగర కార్యదర్శి సుజాత జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్మించిన మాతా శిశు ఆరోగ్య కేంద్రం 40 కోట్ల 50 లక్షలతో 2022 లోనే భవన నిర్మాణం పూర్తయినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా నీరుఉపయగంలో ఉంటుందని. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని. పాతభవనంలోనే జిల్లా కేంద్ర ఆసుపత్రి లో గర్భిణీ మహిళలకు ప్రసవాలు నిర్వహించటంతో అక్కడ సరైన సౌకర్యాలు లేక, సరిపడా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో. అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వాళ్ళు ప్రసవం చేయించుకునే పరిస్థితి వస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ అనారోగ్యాలతో చేరిన వారికి సకాలంలో వైద్యం అందించి ఆపరేషన్లు చేయటంలో సరిపడా థియేటర్లు లేవని కారణంతో నెలల తరబడి రోగులకు వేచి ఉంచే పరిస్థితులు ఉన్నాయని. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అదే మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తే అందులోనే మహిళల ప్రసవాలను నిర్వహించటానికి సౌకర్యవంతంగా ఉండి పాత భవనంలో ఇతర అనారోగ్యాలతో చేరిన వారికి సకాలంలో వైద్యం అందించటానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నూతనంగా నిర్మించి వినియోగంలోకి తేలేకపోయినా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని వాడకంలోకి తేవాలని జిల్లా కేంద్ర ఆసుపత్రికి సరిపడా వైద్య సిబ్బందిని నియమించి పేద, మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పరిశీలించి తప్పకుండా మత శిశు ఆరోగ్యం కేంద్రాన్ని ప్రారంభించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తి గురువు






**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 10 :** ఇందూర్ నగరంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మల్లారంలో ఉన్న శ్రీ లింగేశ్వర ఆశ్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆశ్రమాధిపతి పూజ్యశ్రీ పిట్ల కృష్ణమహారాజ్ గురుజీని దర్శించుకొని వారి ఆశీర్వాదాలను పొందారు.అనంతరం దత్త గుడి, నిరుకొండ హనుమాన్,పలు దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తిని గురువులుగా భావిస్తాం అన్నారు.ప్రతి వ్యక్తికి మొదటి గురువులు వారి తల్లి తండ్రులే అని అన్నారు,సనాతన హిందూ ధర్మంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః? గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అంటుగురువులను త్రిమూర్తులతో సమానంగా కొలవడం జరుగు తుందన్నారు.గురుపౌర్ణమి పర్వదినం గురువులకు కృతజ్ఞతలు చెప్పే రోజు మాత్రమే కాకుండా, విజ్ఞానాన్ని, సంస్కారాన్ని మరియు ఆధ్యాత్మికతను విశ్వసించేవారి కోసం గొప్ప అనుభూతిని కలిగించే దినం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ శివునూరు, శ్రీధర్, సతీష్, బాబీ సింగ్,నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 10:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. భద్రాచలం పట్టణంలో అంతర్భాగంగా ఉండి ఏపీలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. ఐదు గ్రామ పంచాయతీలు అయిన యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ లను తెలంగాణలో కలపాలని ఏపీ సీఎంకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.



M.L.C.
AUTHORITIES CONSTITUENCY
ABAD

Hyderabad, T.S - 500034
Ph No: 040 - 2359 9999
E-Mail: kavitha.telangana@gmail.com

హైదరాబాద్,
10 జూలై 2025.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్.

**విషయము : భద్రాచలం పట్టణంలో అంతర్భాగంగా, పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయడం గురించి**

ఉమ్మడి రాష్ట్రం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత పోలవరం ముంపు పేరుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను చీకటి ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేయించుకున్నారు. 2014లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మీరు పట్టుబట్టి ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసుకున్నారు. తద్వారా లోయర్ సీలేరు పవర్ ప్లాంట్ ను లాగేసుకొని తెలంగాణలో కరెంట్ కష్టాలకూ కారకులయ్యారు. పోలవరం పేరుతో భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని ముంచేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడు మండలాలను ఏకపక్షంగా విలీనం చేసుకోవడంతో భద్రాచలం పట్టణంలో అంతర్భాగంగా ఉన్న, పట్టణాన్ని ఆనుకొని ఉన్న యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

భద్రాచలం రాముల వారి గుడి మాన్యం భూములు పురుషోత్తపట్నం రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్నాయి. రాములవారు తెలంగాణలో ఉంటే ఆయన మాన్యం భూములు ఏపీలో ఉండటంతో ఆ భూముల్లో ఇష్టారాజ్యంగా కబ్జాలు కొనసాగుతున్నాయి. కబ్జాలను అడ్డుకునే ప్రయత్నం చేసిన భద్రాచలం రామాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవి గారిపై కబ్జాదారులు దాడి చేసిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నది. రాముడి పేరు చెప్పి కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో మీరు భాగస్వామిగా ఉన్నారు. అదే రాములవారు కొలువై ఉన్న భద్రాచలం పట్టణాన్ని పోలవరంలో ముంచేసే కుట్రలు చేస్తున్నారు. యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామాలు ఏపీలో అంతర్భాగంగా ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు విద్య, వైద్యం సహా ఇతర సేవలు పొందడానికి, ఉపాధిని అందిపుచ్చుకోవడానికి వందల కి.మీ.ల దూరం వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది.

ఆ ఐదు గ్రామాల ప్రజల సమస్యలను చూసి చలించిపోని వారు మానవతావాదులే కారనే విషయాన్ని గుర్తించాలి. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంతో పాటు భద్రాచల రాముల వారి భూముల పరిరక్షణ కోసం వెంటనే యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కల్వకుంట్ల కవిత,
తెలంగాణ శాసన మండలి సభ్యురాలు.

# కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ కు సన్మానం



**మెట్ పల్లి రూరల్ (మన వెలుగు) జులై 10 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూరు ఓం శ్రీ సాయి దివ్య మందిరంలో గురు పౌర్ణమి వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జారపు శ్రీనివాస్, సాయి శ్రీనివాస హాస్పిటల్ మేనేజ్మెంట్ అవుట్ల లక్ష్మణ్ లను ఆలయ అధ్యక్షుడు బిజ్జారపు నవీన్ గురువారం సన్మానించారు.ఈసందర్భంగా ఆలయ పురోహితులు రవి శర్మ ఆశీర్వచన%శీ% అందచేసి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంగుల బలరాం మూర్తి,ఆలయ సభ్యులు కైలాష్, గంగాధర్, రాజం, సత్యనారాయణ,కాంగ్రేస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాస్, నాయకులు నేరేళ్ల లక్ష్మణ్ తదితరులు.

# గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా వేల్పూర్ లో గణపతి యజ్ఞం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 10 :** గురు పౌర్ణమి సందర్భంగా వేల్పూర్ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో దేవతలను ఆరాధిస్తూ వారి అనుగ్రహ ప్రాప్తికి గణపతి యజ్ఞాన్ని గురువారం వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ఇష్టమైన వస్తువులను, ఆహారాన్ని, ద్రవ్యాన్ని దేవతలకు అర్పించారు. యజ్ఞం ద్వారా తమ తమ కోరికలను దేవతలకు తెలుపుకునేందుకు యజ్ఞాన్ని నిర్వహిస్తారు. తద్వారా దేవతలు అనుగ్రహించి కోరికలను తీరుస్తారనే విశ్వాసం ఉంది. పవిత్రమైన వేదమంత్రాలతో వేదాల్ని ఉచ్చరిస్తూ, శాస్త్ర సమ్మతంగా, సాహిత్య బద్ధంగా వేదాధ్యయనం చేసిన వేద పండితులచే యజ్ఞం నిర్వహించడం ముదావహం. ఆత్మను శుద్ధి చేసుకోవడానికి యజ్ఞం ఒక మార్గం. మామిడి, మర్రి, జువ్వి, రావి, మోదుగ ఎండిన చెట్ల కొమ్మలను సమిధలుగా ఉపయోగిస్తారు. సమిధలు, ద్రవ్యం, మూలికలు, నెయ్యి మున్నగినవి అగ్ని భగవానునికి యజ్ఞంలో సమర్పిస్తారు. యజ్ఞంలో అగ్నిని ప్రజ్వలింప చేయడానికి, ఆహుతులను వేయడానికి సమిధల్ని ఉపయోగిస్తారు. అగ్నిహోత్రం అనేది యజ్ఞంలో ముఖ్యమైన అంశం. యజ్ఞంలోని అగ్నిలో ఆహుతులు ఇచ్చినవన్నీ దేవతలకు చేరుతాయి. ఈ యజ్ఞాన్ని స్థానిక వేల్పూర్ వేద పండితులు టి. పవన్ శర్మ బృందం, సాయిబాబా ఆలయ అర్చకుడు అనురాగ్ పాండే నిర్వహించారు. యజ్ఞ కార్యంలో ఆధ్యాత్మిక ప్రచారకులు శ్రీ రాఘవేంద్ర స్వామీజీ, ఆలయ అభివృద్ధి కమిటీ క్రియాశీల కార్యవర్గ సభ్యులు, దంపతులు, కుటుంబ పరివార సమేతంగా పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సాయి సేవకులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టి.ఐ శిక్షణతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

## - సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

## - కలెక్టర్ తో కలిసి ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ను సందర్శించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 10 :** విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణ సంస్థలను నిరుద్యోగ, యువతీ యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం నిజామాబాద్ పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐను సందర్శించారు. టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్టెనో తదితర ట్రేడ్ లకు సంబంధించిన వర్క్ షాప్ లు, తరగతులకు వెళ్లి నిశిత పరిశీలన జరిపారు. వివిధ ట్రేడ్ లలో అందిస్తున్న శిక్షణ తీరు గురించి, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాల గురించి ప్రిన్సిపాల్ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ.టి.ఐ లలో చేరిన వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో మమేకమై, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి వాకబు చేశారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వీటికి అనుసంధానంగా నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అధునాతన కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను కూడా ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు. ఐటిఐ లలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రైల్వే, బీడీఎల్, మిధాని వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, సొంతగా పరిశ్రమలు స్థాపించుకునేందుకు, ప్రైవేట్ రంగంలో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, యువతలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచాలని కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు నేరుగా ఐ.టి.ఐ లలో ప్రవేశాలు పొంది, తాము ఎంచుకున్న కోర్సులలో శిక్షణ పొంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్ మెంట్ ల కోసం టాటా వంటి ప్రముఖ కంపెనీలతో కూడా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఐ.టి.ఐ ఇన్స్ట్రక్టర్ లు ఉన్నారు.

# జీవనశైలి వ్యాధులపై సమీక్ష

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జులై 10 :** జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య ఉప కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు,చికిత్స మరియు రిఫరల్ సర్వీసెస్ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఎన్సిడి డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ అబ్దుల్ వాసి హాజరైనట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో ఆశాలు ,ఏఎన్ ఎంలు ఆబా కార్డు జనరేషన్, ఏఎన్ఎం పరీక్షలు చేసి,పిహెచ్ సి వైద్యాధికారికి రిఫర్ చేయాలని, డబుల్ ఎంట్రీ, డమ్మీ ఎంట్రీ లాంటివి చేయరాదని.ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ మాట్లాడుతూ హైపర్ టెన్షన్ డయాబెటిస్ మరియు క్యాన్సర్ సంబంధించిన 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ చేసే నిర్ధారణ పరీక్షలు ,చికిత్స యొక్క నూతన సవరణలపై మరియు ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్ పై వైద్యాధికారుల సందేహాలను అన్నింటిని నివృత్తి చేయడం జరిగింది. ప్రైవేటులో చికిత్స పొందుతున్న వారందరూ ప్రభుత్వ చికిత్స విధానంలోకి రావాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఓఎన్సిడి డాక్టర్ సామ్రాట్ యాదవ్, కోఆర్డినేటర్ పి వెంకటేశం, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు మరియు వివిధ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు హాజరయ్యారు.

# కోటయ్య క్యాంప్,కోనాపూర్ లలో ఇందిరా మహిళా శక్తి సంబురాలపై కళాజాత ప్రదర్శనలు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 10 :** వర్ని మండలం కోటయ్య క్యాంపు, కమ్మర్పల్లి మండలం కోనాపూర్ గ్రామాలలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమాలపై కళాజాత బృందాలు ప్రదర్శనలు నిర్వహించాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా సాధికారత సంబురాలలో భాగంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.పద్మశ్రీల నేతృత్వంలో సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ప్రపంచ జనాభా దినోత్సవం పై సన్నాక సమావేశం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 10 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాలపై వివిధ పీహెచ్ సిల వైద్యాధికారులతో జిల్లాస్థాయి సన్నాక సమావేశాన్ని నిర్వహించినట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో అర్హులైన దంపతుల రిజిస్టర్లను సవరించాలని,అర్హులైన దంపతులందరూ శాశ్వత మరియు తాత్కాలిక కుటుంబ పద్ధతులను అవలంబించేలా చూడాలని, ఈ సందర్భంగా జిల్లాలో పురుషుల కొరకు కుటుంబ నియంత్రణ చికిత్స అయిన ఎన్ ఎస్ వి /వాసక్టమి నీ ఆర్మూర్, డిచ్పల్లి, మోర్తాడ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన పి పి ఐ యు సి డి, ఐయూసీడీ, అంతరా ఇంజక్షన్, ఓరల్ పిల్స్, పురుషుల కొరకు నిరోద్ లాంటివి వాడి జనాభాను నియంత్రించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ సుప్రియ, పి ఓ ఎన్ సి డి డాక్టర్ సామ్రాట్ యాదవ్, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు మరియు వివిధ పిహెచ్సి ల వైద్యాధికారులు హాజరైనారు.

# గురుపౌర్ణమి రోజున గురువుల గొప్పతనం గురుంచి విద్యార్థులకు వివరించిన

## - కార్యదర్శి కోల రవీంద్ర ముదిరాజ్




**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జులై 10 :** గురు పౌర్ణమి సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం శాఖ వారు అధ్యక్షులు ఈ సి హెచ్ చారి, కార్యదర్శి కోల రవీందర్ ముదిరాజ్, జిల్లా పరిషత్ షాపూర్ నగర్ హెడ్మాస్టర్ తిరుపతి రెడ్డి, జిల్లా పరిషత్ నెహ్రూ నగర్ హెడ్మాస్టర్ , ఎం ఈ ఓ జెమినీ మరియు అధ్యక్షులు సిహెచ్ చారి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కార్యదర్శి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువుల గాను గౌరవించాలి క్రమశిక్షణతో చదువుపై ఏక గ్రత సంస్కారం నేర్చుకోవాలని వివేకానందుని సూక్తులు ఆయన జాతికి అందించిన అటువంటి చరిత్రను ప్రతి విద్యార్థి చదవాలని తెలియజేయడం జరిగింది కావున అధ్యక్షులు సిహెచ్ చారి మాట్లాడుతూ గురువులకు తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు చదువుకోవాలని పాఠశాలలో ఉండే ఆరు ఏడు గంటలు మాత్రమేనని మిగతా 17 గంటలు ఇంటి దగ్గరే ఉంటారని తల్లితండ్రులకు ఆసరాగా ఉంటూ ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలను శ్రద్ధగా విని ఈ పాఠశాలకు ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఉపా చెప్పిన విధంగా నడుచుకోవాలని విద్యార్థులకి గీత బోధన చేయడం జరిగింది. ఎం ఈ ఓ మాట్లాడుతూ ప్రభుత్వం బీద విద్యార్థుల కై కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని డ్రస్సులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు అందిస్తుందని దీనిని ఉపయోగించుకొని ఇక్కడ బీఎస్సీ, బీఈడీ మంచి ఉపాధ్యాయులతో విద్యా అందిస్తున్నామని శ్రద్ధగా విని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంచిగా చదువుకుంటే ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థులకు 90% ప్రభుత్వ ఉద్యోగాలు మనకే వస్తాయని ఆమె విద్యార్థులకు చెప్పడం జరిగింది. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా యొక్క పాఠశాలలు టెన్త్ లో 92% శాతం సూచించిన సాధించామని మాకు సరైన గదులు ఉన్నాయని మంచి ఆటస్థలం ఉందని ఇక్కడ చదువుతున్నటువంటి ఉపాధ్యాయులను ఉపయోగించుకొని పై చదువులు కావున మా యొక్క విద్యార్థులను పాటలకు సక్రమంగా చెబుతున్నామని ఈ యొక్క పాఠశాలకు విద్యార్థులు సక్రమంగా రావడం సంతోషకర విషయం అని తెలియజేయడం జరిగింది. మన ఈ యొక్క పాఠశాలకు ఎవరైనా దాతలు ఉన్నట్లయితే సహకరించి మా యొక్క పాఠశాలను అభివృద్ధికై తోడ్పడాలని మేము మా సహాయ శక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేసినారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద,మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని,2022-23 ,2023-24,2024-25 విద్యాసంవత్సరాలకు సంబంధించి మొత్తం 3 విద్యాసంవత్సరాల నిధులు మొత్తం పెండింగ్ లో ఉన్నాయని, దాదాపు 6వేల కోట్ల పై ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, విద్యాసంవత్సరం పూర్తి అయ్యాక ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక పోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు నాన ఇబ్బందులు పడుతున్నారని అనేక కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని అనడంతో తల్లితండ్రులు అప్పులు చేసి మరీ ఫీజు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ తమ అధికారంలో రాగానే ఫీజు విడుదల చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి కూడా మాట తప్పుతున్నారని ఒకసారి సెటిల్మెంట్ రూపంలో ఫీజు బకాయిల విడుదల అని సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తే పరీక్షలు నిర్వహిస్తేనే విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పరని, కనీసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్లో ఉన్న చలన్ల నిధులు అయిన విడుదల చేస్తే కొద్ది ఉపశమనం కలుగుతుంది అని అదే విధంగా బడ్జెట్ కళాశాలలు సైతం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటూ కిరాయిలు కట్టలేక, బోధన బోధనేతర సిబ్బంది కి సకాలంలో జీతాలు ఇవ్వలేనీ పరిస్థితి ఉందని, ప్రభుత్వం ఓట్ల కోరకు రైతులకు రైతు భరోసా పైసలు ఇచ్చి విద్యార్థుల ఫేస్బుక్ విడుదల చేయకపోతే విద్యార్థులు తల్లిదండ్రుల ఓట్లు ఎలా పడతాయని? ప్రజాప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అయిందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సకాలంలో విడుదల చేయాలని, పది రోజుల్లో ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నవీన్ కృష్ణ ,సంతోష్ ,టోకు,రమేష్ పాల్గొన్నారు.

# నయాపూల్, హైదరాబాద్‌లో విపరీతమైన అక్రమ నిర్మాణం

**హైదరాబాద్ (మన వెలుగు) జులై 10 :** మిస్టర్ మొహమ్మద్ అన్వర్ ఉల్ హక్, యూసఫ్ బజార్, నయాపూల్, హైదరాబాద్‌లో 172-చదరపు యార్డ్ స్థలానికి చట్టబద్ధమైన యజమాని, తన భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణ కార్యకలాపాలపై ఫిర్యాదు చేశారు. ఈ విషయం, మునిసిపల్ అధికారుల మరియు స్థానిక పోలీసుల చట్టాన్ని అమలు చేయడంలో విఫలమవుతున్నందుకు సంబంధించి పెరుగుతున్న ఆందోళనను సూచిస్తుంది. జూన్ 20, 2025న చార్మినార్ జోన్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జి చ్ ఎమ్ సి) జోనల్ కమిషనర్‌కు పంపిన తన విస్తృతమైన ఫిర్యాదులో, మిస్టర్ అన్వర్, మునిసిపల్ నంబర్లు 22-8-245/8 మరియు 22-8-244 నుండి 259/Aమరియు 22-8-244 నుండి 256/బిని తనదిగా పేర్కొన్నారు. ఈ ఆస్తులు, ఎస్ ఆర్ ఓ చార్మినార్‌లో నమోదైన అమ్మకపు పత్రాల ప్రకారం, మొత్తం 172 చదరపు యార్డులు మరియు 2010, 2005, మరియు 2019లో నమోదైన పత్రాల ద్వారా చట్టబద్ధంగా పొందబడ్డాయి. మిస్టర్ అన్వర్ ఇప్పటికే హైదరాబాదులోని **VIII** జూనియర్ సివిల్ జడ్జి వద్ద **O.S** నం. 783/2018లో శాశ్వత ఆంక్షను పొందారు, ఇది మిస్టర్ హమీదుద్దీన్ క్వాద్రి మరియు ఇతరులను తన శాంతియుత స్వాధీనం మీద జోక్యం చేసుకోవడానికి నిరోధిస్తుంది. అయినప్పటికీ, అక్రమ నిర్మాణం మిస్టర్ క్వాద్రి తరఫున పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా పనిచేస్తున్నట్లు చెప్పే మిస్టర్ హబీబ్-ఉల్-రహ్మాన్ అనే వ్యక్తి ద్వారా జరుగుతోంది.మరింతగా, అక్రమ నిర్మాణం **GHMC** నుండి ఎలాంటి అనుమతి లేకుండా జరుగుతున్నట్లు సమాచారం, ఇది మునిసిపల్ నిబంధనలను ఉల్లంఘించడం. మిస్టర్ అన్వర్, ఈ కార్యకలాపం మునిసిపల్ నంబర్ 22-8-257 కింద జరుగుతున్నట్లు పేర్కొన్నారు, ఇది వాస్తవానికి అజీమ్ ఫుట్‌వేర్‌కు చెందినది, మరియు అనుమానిత ఆక్రమణదారులకు కాదు.పోలీసుల నిర్లక్ష్యం కూడా ఈ పరిస్థితిని మరింత కష్టతరంగా చేసింది, వారు అక్రమత మరియు కొనసాగుతున్న నిర్మాణం గురించి పూర్తిగా సమాచారమున్నప్పటికీ, జోక్యం చేసుకోవడంలో విఫలమయ్యారు లేదా కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో విఫలమయ్యారు. ఈ చట్టం అమలు చేయడంలో నిర్లక్ష్యం, అనధికార నిర్మాణం అభివృద్ధి చెందడానికి అనుమతించింది, ఇది మిస్టర్ అన్వర్ యొక్క ఆస్తి హక్కులకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది.మిస్టర్ అన్వర్, **GHMC** తనకు సంబంధించిన ఆస్తి మరియు శీర్షిక పత్రాలను ధృవీకరించాలని, తప్పుగా పొందిన అనుమతులను రద్దు చేయాలని, అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని మరియు కూల్చాలని డిమాండ్ చేశారు. తన ఫిర్యాదులను సమర్థించడానికి కోర్టు తీర్పులు, సర్వే నివేదికలు మరియు అంచనా కాపీలు వంటి అనేక పత్రాలను జోడించారు.ఈ విషయం, హబీబ్-ఉల్-రహ్మాన్ మరియు రామ్ ప్రసాద్ శర్మ మధ్య **III A.C.J.** సిటీ సివిల్ కోర్టులో **O.S.** నం. 562/2018లో పెండింగ్‌లో ఉన్న సమాంతర పౌర వివాదం ద్వారా కూడా సంక్లిష్టమైంది, ఇది స్థితి క్వో ఆదేశం కింద ఉంది.ఈ పరిస్థితి, పౌర సంస్థలు మరియు పోలీసు అధికారుల మధ్య సమన్వయ లోపం గురించి తీవ్రమైన ఆందోళనలను పెంచుతుంది, ఇది చట్టాన్ని పాటించే పౌరులను వేధించడం మరియు అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలమవుతుంది. మిస్టర్ అన్వర్ ప్రతి చట్టపరమైన మార్గాన్ని అనుసరించి, అనుకూల కోర్టు ఆదేశాలను పొందినప్పటికీ, అధికారుల చర్యల లోపం ఆ ప్రయత్నాలను అసమర్థంగా చేసింది. ఇది వారి బాధ్యత కాదా? వారు ఇంత నిర్లక్ష్యంగా తమ విధులను నిర్లక్ష్యం చేయడానికి అధికారులుగా మారారా? సంవిధానం మరియు ప్రాథమిక హక్కులున్నా, మన అధికారుల నుండి మాకు ఈ ఫలితమే వస్తున్నదా..?

**సంక్షేపం :-** ఈ కేసు, అనధికార నిర్మాణాలు, చట్టపరమైన పత్రాల దుర్వినియోగం మరియు అధికారుల నిర్లక్ష్యం భారతదేశంలోని పట్టణ ప్రాంతాలలో విస్తృతమైన నమూనాను ప్రతిబింబిస్తుంది. %+ఎవీజ% మరియు పోలీసుల నుండి నిశ్శబ్దం మరియు నిర్లక్ష్యం వ్యవస్థాపక లోపాలను మరియు సంభవిత అవినీతి సూచిస్తుంది. మిస్టర్ అన్వర్ వంటి పౌరులు తమను తాము రక్షించుకోవడానికి, సమర్థమైన అమలుపరచడం మీద ఆధారపడి ఉన్న కోర్టులపై ఆధారపడుతున్నారు, ఇది తీవ్రంగా లోపం ఉంది.తక్షణ జోక్యం చట్టపరమైన ప్రక్రియ మాత్రమే కాదుఇది పాలన, పారదర్శకత మరియు వేగంగా పట్టణీకరించబడుతున్న హైదరాబాద్‌లో వ్యక్తిగత హక్కుల రక్షణకు పరీక్ష..

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఓర్వలేకే బిఆర్ఎస్ పెద్దల విమర్శలు

## - కొమిరెడ్డి కరంచంద్



**మెట్ పల్లి (మన వెలుగు) జూలై 11 :** ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ పెద్దలు చౌకబారు విమర్శలు చేయడాన్ని టి పి సి సి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఖండించారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలువు దోపిడి చేసి అప్పు ల కుప్పగా మార్చిన మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన హైదరాబాదు నుండి మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పెద్దల తీరుపై మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలుగా అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ము లేక, బయటి వేదికలపై లేని పోనీ సవాళ్లు చేయడం వారి చేతగానితనాన్ని బహిర్గతం చేస్తోందని ధ్వజమెత్తారు. ఆర్థిక సంక్షోభంతో దివాలా తీసిన రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెకించడానికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, మరోవైపు మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లు, రైతుల పక్షపాతిగా, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై బీ ఆర్ఎస్ పెద్దలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాలేశ్వరం, కార్ రేస్, ఢిల్లీ చీఫ్ లిక్కర్ కుంభకోణాల్లో నిండా మునిగిన బీఆర్ఎస్ పెద్దలను తెలంగాణ ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎద్దేవా చేశారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం పై అవగాహన ర్యాలీ



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీ ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా అవగాహన ర్యాలీలో చిన్నకుటుంబం చింతలేని కుటుంబం, కుటుంబ నియంత్రణ పాటించండి, పరిమిత కుటుంబం అపరిమిత ఆనందం, ఒకరు ముద్దు ఇద్దరూ హద్దు, అనే నినాదాలతో హోరెత్తిస్తూ చంద్రశేఖర్ నగర్ కాలనీ వీధుల్లో ర్యాలీని ఘనంగా నిర్వహిస్తు ,ప్రధాన కూడలిలో మానవహారాన్ని నిర్వహించి నినాదాలు చేశారు తిరిగి పట్టణ ఆరోగ్య కేంద్రానికి చేరుకొని అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి మహిళ శరీరం మరియు మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయమని అన్నారు.మాతా శిశు మరణాలకు మరియు జనాభా పెరుగుదలకు కారణమైన బాల్య వివాహాలు నిషేధించాలని తెలియజేశారు.ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో అర్హులైన దంపతుల రిజిస్టర్లను సవరించాలని, అర్హులైన దంపతులందరూ శాశ్వత మరియు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించేలా చూడాలని, ఆశాలు ఏఎన్ఎంలు వారి వారి గృహ సందర్శనలో భాగంగా ప్రతి ఇంటిలోని అర్హులైన దంపతులను శాశ్వత మరియు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల కోసం కౌన్సిలింగ్ చేయాలి అన్నారు .ప్రతి పీహెచ్సీలో తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల ను ప్రదర్శిస్తూ కార్నర్ నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో పురుషుల కొరకు కుటుంబ నియంత్రణ చికిత్స అయిన ఎన్ ఎస్ వి /వాసక్టమి నీ ఆర్మూర్, డిచ్పల్లి, మోర్తాడ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన పి పి ఐ యు సి డి, ఐయూసీడీ, కాపర్ టీ, ఛాయా,అంతరా ఇంజక్షన్, ఓరల్ పిల్స్, పురుషుల కొరకు నిరోద్ లాంటివి వాడి జనాభాను నియంత్రించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పర్యవేక్షణ సిబ్బంది అందరూ ప్రత్యేక దృష్టితో ప్రతి అంశాన్ని పరిశీలించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అంజన, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, పిఓఎంసిహెచ్ డాక్టర్ సుప్రియ, పి ఓ ఎన్ సి డి డాక్టర్ సామ్రాట్ యాదవ్, పి ఎస్ సి వైద్యాధికారిని డాక్టర్ శిఖరా, డెమో నాగలక్ష్మి,డి హెచ్ ఈ లు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, డిపిహెచ్ఎన్ఓ స్వామి సులోచన, డిపి ఏమో శ్రీనివాస్, హెచ్ ఇ ఓ లు లింగారెడ్డి ,గోవర్ధన్, నాగరాజు , పి వెంకటేశం మరియు వివిధ యూపిహెచ్సి ల సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు హాజరైనారు.

మన వెలుగు
TEL:T/TG/2024/0814
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బోనాలు

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** ఇందూర్ నగరంలోని వినాయక్ నగర్ లో గాల లక్ష్మి సిల్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్ధలతో బోనం చేసి అమ్మవారిని కోలిస్తే స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వస్తుందని భక్తులందరు నమ్మకంగా భావిస్తారని అన్నారు. అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు. నగర ప్రజలందరు అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాల తోఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేసా రు. మహాలక్ష్మినగర్ వాసులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా పండుగను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసిం చారు. ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, డప్పుల శబ్దంతో, పాటలతో, కోలాటాలతో ప్రదర్శనలు ఇస్తూ సంబరాలను మరింత భక్తిమయంగా, శోభాయమానంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య & లింగం, లక్ష్మి సిల్క్స్ షాపింగ్ మాల్ అధినేత శీతల్ మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, పార్షి రాజు, అల్లాడి రాజు, భోగ గంగాధర్, ఆనంద్, శివునూరి భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ




**మెట్ పల్లి (మన వెలుగు) జూలై 11 :** వెంకట్రావుపేట పరిధిలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు మాజీ సర్పంచ్ టిపిసిసి నాయకులు కొమ్మిరెడ్డి లింగారెడ్డి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని దశలవారీగా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల నగదును అందజేస్తుందని లబ్ధిదారులకు వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి ప్రేమలత కాంగ్రెస్ నాయకులు పాషా కురేసిఏషాల రాజశేఖర్ రెడ్డి కడెం హైమ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** ఇందూర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 96 మందికి 28,87,500 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు. ఇప్పటివరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50 శాతం ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి మంగళం పాడిందని అన్నారు మహిళకు 2500, తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ రంగంపై అవగాహన కార్యక్రమం




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం "స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా" మరియు, "కామర్స్ విభాగం" ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్. బి.ఐ. అందిస్తున్న సేవలపై, ఉద్యోగ అవకాశాలపై ఎస్. బి.ఐ. నిజామాబాద్ రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కోలేటి, హెచ్.ఆర్. మేనేజర్ ఎం.రాజన్న తులసురాం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కలిగించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.రంగరత్నం, కామర్స్ విభాగాధిపతులు.వినయ్ కుమార్, డా.రంజిత, పి.ఆర్.వో. దండు స్వామి, గ్రంథాలయాధికారి పూర్ణ చందర్ రావు, వివిధ విభాగాధిపతులు డా. రామకృష్ణ, రమేశ్ గౌడ్, ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డా. రామస్వామి, తదితర అధ్యాపకులు, కామర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

## - జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి






**నిజామబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అంకిత భావంతో కృషి చేస్తూ, తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు దోహదపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లాకు వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్నందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత వానాకాలం పంటలకు గాను రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేశారు. వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర, ఇతర అన్ని రంగాలకు కలిపి రూ. 17990.59 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ప్రాధాన్యత రంగాలకు రూ. 13928.92 కోట్ల రుణ సదుపాయం కల్పించాలని వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా అందుబాటులో ఉన్న రుణ వసతి గురించి వారికి అవగాహన కల్పిస్తూ, ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులకు విద్యా రుణాలను అందించేందుకు చొరవ చుపాలన్నారు. అదేవిధంగా వివిధ వర్గాల అభ్యున్నతి, ఆర్థిక ప్రగతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల కింద బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్ధవంతంగా అందించాలని అన్నారు. వీధి వ్యాపారాలు నిర్వహించే వారికి సూక్ష్మ రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని, తద్వారా వారు వ్యాపార లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఆర్థిక తోడ్పాటును అందించినట్లు అవుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలలో అరవై సంవత్సరాలు పైబడిన వారికి కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి, అవసరమైన వారికి రుణాలు అందించాలని సూచించారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది దివ్యాంగులు సభ్యులుగా ఉన్న సంఘాలకు కూడా బ్యాంకులలో ఖాతాలు తెరిచేందుకు అనుమతించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ రాములు, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

## - ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోటగిరి శ్రీనివాస్ అధ్యక్షతన ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. 10వ తేదీన నా. హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసిఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వియాద దేవిరవిందర్, సుప్ప ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న సిద్దగోని శ్రీనివాస్ వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో కేవియట్ వేసి బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ఇవ్వాలి

**- రిజర్వేషన్ల పెంపు బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ ఇవ్వాలి**
**- ఆర్డినెన్స్ పాస్ చేసేలా బీజేపీ రాష్ట్ర నేతలు చొరవ తీసుకోవాలి**
**- తాత్కాలికంగా రైల్ రోకో వాయిదా.. ఆర్డినెన్స్ జారీలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తాం**
**- జాగృతి బైక్ ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల ప్రయత్నం**
**- పూలే, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు**
**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**






**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే హైకోర్టులో కేవియట్ దాఖలు చేసి ఆర్డినెన్స్ జారీ చేయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ నాయకులతో కలిసి శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ తో తెలంగాణ జాగృతి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించిందన్నారుయూపీఎఫ్ తో కలిసి అన్ని కుల సంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశాలు, ఐక్య ఉద్యమాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచామన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని.తమ ఉద్యమాలకు దిగివచ్చి రాష్ట్ర శాసనసభ,శాసన మండలిలో రెండు బిల్లులు ప్రవేశ పెట్టిందన్నారు.అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లుల ఆమోదం కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈనెల 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్, బీజేపీల వైఖరిని ఎండగట్టామన్నారు.తమ ఒత్తిడికి తలొగ్గే రాష్ట్ర కేబినెట్ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట సవరణ చేసిందన్నారు. ఇది నూటికి నూరుపాళ్లు తెలంగాణ జాగృతి సాధించిన విజయమన్నారు. సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ జారీ తన మర్యాదను నిలబెట్టుకోవాలన్నారు. వెంటనే ఆమోదం తెలిపేలా రాష్ట్ర బీజేపీ నాయకులు గవర్నర్ పై ఒత్తిడి పెంచాలన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధి ఉంటే 18 నెలలు ఎందుకు ఆగారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తెస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో తాము పిలుపునిచ్చిన రైల్ రోకోను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. గవర్నర్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ జారీ చేయకపోతే మళ్లీ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదన మాత్రమే చేశారని, విద్య, ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపేలా బీజేపీ నేతలు కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ తో పాటు బీజేపీ నేతలు ప్రజల ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి బండి సంజయ్ తీసుకోవాలన్నారు. షెడ్యూల్ 9లో బీసీ రిజర్వేషన్లను చేర్పించి రాజ్యాంగ పరమైన భద్రత కల్పించాలన్నారు. అప్పుడే ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీలకు రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందా అని వారం రోజుల పాటు ఒక కంట కనిపెడుతామన్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ కు ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నానని. లేనిపక్షంలో మళ్లీ ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థ న్యూట్రల్ గా వ్యవహరించడం లేని విషయం అందరికీ తెలిసిందేనన్నారు. బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ జారీ చేస్తే దానిని ఎవరైనా వ్యతిరేకిస్తే వారి ఇండ్ల ముందు చావు డప్పు కొడుతామని యూపీఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్ హెచ్చరించారు. సమావేశంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు రూప్ సింగ్, వరలక్ష్మీ, లలితా యాదవ్, సంపత్ గౌడ్, కొట్టాల యాదగిరి, నరేందర్ యాదవ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లపై బీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత**



**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 11 :** బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిళేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,బాలరాజు, యాసారం శ్రీనివాస్,కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి,గడీల జగన్ రెడ్డి,శ్యామల, నరసింహ, అశోక్,సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్,కిరణ్ నాయక్, శంకర్ రావు,పాశం నరేందర్, కిరణ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆడిషనల్ కలెక్టర్



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణతీరును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అనంతరం మరిపెడ పిహెచ్ సి ని తనిఖీచేసి మండలవైద్యాధికారి డాక్టర్ గుగలోత్ రవి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పేదోడి జీవితంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ పార్టీ

**- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 11:** ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదోడి సొంతిల్లు కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందజేసి వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నింటినీ అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు.శుక్రవారం నిజామాబాద్ రూరల్ నియోజ కవర్గంలోని మల్కాపూర్ (ఏ) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను రూరల్ ఎమ్మె ల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మల్కాపూర్(ఏ) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పారదర్శకంగా నిర్వహిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయి.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించిందన్నారు.10సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప అభివృద్ధి ఏమి చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు.ఉచిత కరెంట్ బిల్లు,ఉచిత బస్సు,ఇందిరమ్మ ఇల్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు.ఈ సమా వేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మాజీ ఐసీడీఎమ్ ఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బాగారెడ్డి,రూరల్ మండల అధ్యక్షులు ఎల్లన్న,రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మాజీ నరేష్, జనార్ధన్, శ్రీనివాస్,రాంరెడ్డి, వేంకట్ రెడ్డి, కోర్వ గంగాధర్,రాజేంద్ర ప్రసాద్, మహేందర్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించిన డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్



**మెట్ పల్లి (మన వెలుగు) జూలై 11 :** జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో మెట్పల్లి నుండి ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన భాశెట్టి హరీష్ సాజిద్ పాషా ల ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి శ్రీనివాస హాస్పిటల్ అధినేత డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్. కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పెంట ప్రణయ్ తేజ జిల్లా ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ మెట్పల్లి బీసీ సెల్ ప్రెసిడెంట్ చిదుగు కృష్ణ గౌడ్ హాస్పిటల్ డైరెక్టర్ ఆవుట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీ సమస్యలపై మాజీ మేయర్ తోటకూర అజయ్ కు వినతి పత్రం

**- అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తా**



**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 11 :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని13వ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు లో సమస్యలపై డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెన్న రాజు ఆధ్వర్యంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు దేవేందర్ నగర్ కాలనీ పేస్ టు వాసులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్, బైరుగొండ భూపాల్, బైరు మధు,బడిక సోములు,కర్రె బీరప్ప, సాయి, నాగరాజు, మాచర్ల రాజు,రాములు, హరిబాబు, సైదులు, రాజేష్, అనిల్,సోమయ్య, ఐలయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

**- ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దని హెచ్చరిక**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూలై 11 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,డీఎస్పీ జగిత్యాల సూచనలతో శుక్రవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేషం.నెంబర్ ప్లేట్ బండి పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధిస్తూ వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు.ఇకపైన జగిత్యాలలో వాహందారు లందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ని క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు.